నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
ఆదివారం,10 నవంబర్ 2024 8 పేజీలు


## ఏపిఎస్ ఆర్టీసీ రీజనల్ బోర్డు చైర్మన్‌గా

# రెడ్డి అప్పలనాయుడు

**- కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసిన జనసేన నేత**



**ఏలూరు,మేజర్‌న్యూస్** : కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి మూడుపార్టీల్లో కష్టపడిన సామాన్యులకు ప్రాధాన్యతను ఇస్తున్నారని రెడ్డిఅప్పల నాయుడు అన్నారు. కూటమి ప్రభుత్వం నామినేట్ పదవుల్లో తనకు విజయవాడ జోన్ ఏపీఎస్ఆర్టీసీ రీజనల్‌బోర్డు చైర్మన్‌గా ప్రకటించినందుకు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పలనాయుడుని పలువురు జన సైనికులు, వీర మహిళలు, కూటమి పార్టీల నాయకులు చెంచులకాలనీలో ఉన్న నివాసం లో ఆయనను కలిసి అభినందనలు తెలియ జేశారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ తన్ను నియమించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ప్రియతమ నాయకులు పవన్ కళ్యాణ్‌కి, రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి నాదేండ్ల మనోహర్‌కి, విజన్ ఉన్న నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, రాష్ట్రమంత్రి నారాలోకేష్‌కి హృదయపూర్వక ధన్య వాదాలు, అభినందనలు తెలియజేస్తున్నా మన్నారు. ఎన్నికలకి ముందు పార్టీ నాయకులు అందరికీ జనసేన పార్టీ ఏదైతే సంకేతం ఇచ్చిందో దాన్ని కాపాడుకుందని, ఆ దిశగానే ఈరోజున మానాయకులుపవన్‌కళ్యాణ్ , ఆంధ్ర రాష్ట్ర ప్రజల జీవితంకోసం, నూతన తరం కోసం,రాబోయే జనరేషన్ కోసం, రాజకీయాల్లో ఒక పెను మార్పు తేవాలని ఉద్దేశంతో పెట్టిన పార్టీ జనసేన పార్టీ అనిఅన్నారు. పవన్‌కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా మేమందరం కూడా పనిచేస్తు న్నామని, వారు నాకు అప్పుజెప్పిన ఈబాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని తూ.చా. తప్పకుండా సమర్ధవంతంగా ప్రభుత్వానికి ప్రజలకు అన్నివిధాలుగా సమన్యాయం చేస్తానని పేర్కొన్నారు. వారునాకు ఏదైతే అవకాశాన్ని కల్పించారో దానికి ఎక్కడ కూడా వ్యతిరేకంగా వెళ్లకుండా, ప్రభుత్వ ఆస్తుల్ని - తరువాయి 2లో..

## ఉచిత ఇసుక పూర్తి స్థాయిలో

# అందుబాటులో ఉంచేందుకు చర్యలు

**- ఇసుక రవాణాకు వాహనం అవసరమైన వారు ఫెసిలిటేషన్ సెంటర్ 93914 45753, 86682 91997, 81869 39223, 95501 75144, 80991 99883, 91820 37274లకు ఫోన్ చేయాలి - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం,మేజర్‌న్యూస్** : ఉచిత ఇసుకను వినియోగదారులకు మరింత చెరువు చేయుడమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. శనివారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆర్డీవోలు, జిల్లాలోని అందరు తాహసిల్దారులు, ట్రాన్స్పోర్ట్స్‌తో సమావేశమై వినియోగ దారుడు తక్కువ ధరకు ఇసుకను పొందేందుకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడనాగరాణి మాట్లాడుతూ ఇసుక అందుబాటులో లేదు, ఇసుక కారణంగా ఇబ్బంది పడుతున్నాం అనేది జిల్లాలో ఎక్కడ వినిపించకూడదని, దీనికి అవసరమైన పటిష్ట చర్యలను ఇప్పటికే జిల్లా యంత్రాంగం చేపట్టడం జరిగిందన్నారు. మండల రెవిన్యూఅధికారులుమరింతశ్రద్ధపెట్టిజిల్లా యంత్రాంగం సూచించిన విధానాన్ని కచ్చితంగా అమలు అయ్యేలా పూర్తిస్థాయి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. తీపర్రు 1,2 రీచ్‌లలో 20 టన్నుల ఇసుకకు లోడింగ్ చార్జీలు రూ. 2,300లు, ఔరంగాబాద్‌రీచ్‌లో రూ. 4,580 మాత్రమే చెల్లించాల్సిఉంటుందన్నారు. రవాణా చార్జీలు దీనికి అదనం అన్నారు. రవాణా ఛార్జీలు తీపర్రు నుండి పాలకొల్లు రూ. 7,500,నరసాపురంరూ. 9వేలు, భీమ వరం రూ. 10వేలు, ఉండి రూ. 10,800, ఆకివీడు రూ. 11,800 ఔరంగాబాద్ నుండి పాలకొల్లు రూ. 10 వేలు,నరసాపురంరూ. 11,500భీమవరం రూ. 12,500 ఉండి రూ. 13,800- ఆకివీడు - తరువాయి 2లో..

## ఏజెన్సీలో నాటుసారా తయారీపై

# ఉక్కుపాదం

**- రాష్ట్ర అబ్కారీ, మద్య నిషేద శాఖ సంచాలకులు నిషాంత్ కుమార్**

**- ఎంఆర్‌పి ఉల్లంఘునకు పాల్పడితే షాపుల లైసెన్సు రద్దు**



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్** : ఏజెన్సీ ప్రాంతంలో నిషేదిత నాటు సారాయి తయారీపట్ల కఠిననియంత్రణ పాటించాలనిరాష్ట్ర అబ్కారీ,మద్య నిషేదశాఖ సంచాలకులు నిషాంత్ కుమార్ అదేశించారు. నూతన మద్యం విధానం మేరకు ఎట్టి పరిస్థితులలో నాటు సారా వినియోగాన్ని సహించే ప్రసక్తే లేదన్నారు. శనివారం రాష్ట్రంలోని ఏలూరు డిపో,జంగారెడ్డి గూడెం అబ్కరీ స్టేషన్లను నిషాంత్ కుమార్ అకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా అయా ప్రాంతాలలో మీడియాతో మాట్టాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా అన్ని రకాల బ్రాండ్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా రూ. 99కి క్వార్టర్ బాటిల్ నాణ్యమైన మద్యం తగినంత సరఫరా చేస్తున్నామని నిషాంత్ కుమార్‌వివరించారు. తెలంగాణ సరిహద్దుల లోని చెక్ పోస్టులను మరింత పటిష్ట - తరువాయి 2లో..

## అగ్ని బాధిత కుటుంబానికి అండగా రఘురామ్

4లో..

## నూజివీడు ట్రిపుల్ ఐటీకి ఎన్టిపిసి నుంచి సిఎస్ఆర్ నిధులు

# రూ.12.17కోట్లు మంజూరు చేయండి

**- నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ గురుదీప్ సింగ్‌కు ఎంపీ పుట్టా మహేష్ విజ్ఞప్తి**



**డిల్లీ/ఏలూరు,సూర్యబ్యూరో** : ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని నూజివీడు ట్రిపుల్ ఐటీ కళాశాల ప్రయోగశాలల్లో పరికరాలు సమకూర్చుకునేందుకు ఎన్‌టిపిసి నుంచి సిఎస్ఆర్ నిధులు (కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులు) రూ. 12,17,39,355 మంజూరు చేయాలని నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గురుదీప్ సింగ్‌కు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు డిల్లీలోని స్కోప్ కంప్లెక్స్ కార్యాలయంలో ఆయనను ఎంపీ శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. నూజివీడు ట్రిపుల్ ఐటీ కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై వస్తున్న కథనాలపై స్పందిస్తూ తానుసెప్టెంబరు 13న సందర్శించిన సమయంలో విద్యార్థులతో నిర్వహించిన ముఖాముఖి సందర్భంగా - తరువాయి 2లో..



## గత వైసిపి ప్రభుత్వంలో

# అభివృద్ధి వెనక్కి వెళ్ళింది

**- మంత్రి రామానాయుడు**



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** గత వైసిపిప్రభుత్వ పాలనలో అమరావతి రాజధాని, పోలవరం వంటి ప్రాజెక్టులు విద్వాంసానికి గురి కావడంతో పాటు 20ఏళ్లు వెనక్కి వెళ్ళాయని అటువంటి విధ్వంసం పాలకొల్లులోనూ కనిపిస్తుందని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. ఆయన పాలకొల్లులో పార్టీ శ్రేణులు, అధికారులతో కలిసి మోటార్ సైకిల్‌పై - తరువాయి 2లో..

# రైతాంగం,కార్మిక డిమాండ్‌లు పరిష్కారం కోసం ఐక్య ఉద్యమం

## 26న ఏలూరు కలెక్టరేట్ ముందు మహాధర్నా



**ఏలూరు, మేజర్‌న్యూస్:** ఈనెల 26 రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా రైతాంగం,కార్మికుల పరిష్కారం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరిక నోటీసులు జారీ చేస్తూ కలెక్టరేట్ ముందు మహాధర్నా నిర్వహించాలని సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాల ఐక్య వేదిక జిల్లా సన్నాహక సమావేశం పిలుపునిచ్చింది.

శనివారం ఏలూరులోని సిఐటియు జిల్లా కార్యాలయంలో చలో కలెక్టరేట్ మహాధర్నా విజయవంతం కోరుతూ సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక జిల్లా సన్నాహక సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్. లింగరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.ఎన్.వి.డి ప్రసాద్, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా నాయకులు రాజనాల రామ్మోహన రావు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస డాంగే, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.బుచ్చిబాబు, ఏ ఐ కే కే ఎస్ రాష్ట్ర అధ్యక్షులు డి.రంగనాథం, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాయంకుల లక్ష్మణరావు, బి కే యం యు జిల్లా కార్యదర్శి కె.వసంతరావు, ఆదివాసి భారత మహాసభ రాష్ట్ర కార్యదర్శి ఎం.రామన్న మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగానికి, కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు. కేంద్ర మోడీ ప్రభుత్వం ఢిల్లీ రైతాంగ ఉద్యమం సందర్భంగా లిఖితపూర్వకంగా ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని విమర్శించారు. కార్పొరేట్ కంపెనీలకు లాభాలు కట్టబెట్టేందుకు రైతాంగం, కార్మికులు,ప్రజలపై భారాలు వేస్తున్నారని విమర్శించారు. గత పది ఏళ్ల కాలంలో మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు రూ.14.65 లక్షల కోట్లు మాఫీ చేశారని ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతాంగానికి ఒక్క పైసా కూడా మాఫీ చేయలేదని చెప్పారు. కార్మిక, కర్షక ఐక్యతతో ఈనెల 26న రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరిక నోటీసులు జారీ చేస్తూ చలో కలెక్టరేట్ మహాధర్నా నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ మహా ధర్నా జయప్రదం కోరుతూ జిల్లా వ్యాప్తంగా ఈనెల 15 నుండి 24 వరకు గ్రామ గ్రామాన విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించినట్లు చెప్పారు.ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగానికి, కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మద్దతు ధరల గ్యారెంటీ చట్టం తీసుకురావాలని, కేరళ తరహాలో రైతు రుణ విమోచన చట్టం చేయాలని కోరారు.కేంద్ర విద్యుత్ సవరణ బిల్లును,కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను, గిరిజన వ్యతిరేక అటవీ హక్కుల చట్టం సవరణలను రద్దు చేయాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం లో పనులు 200 రోజులకు పెంచాలని, కనీస వేతనం రూ. 600 ఇవ్వాలన్నారు. కార్మికులందరికీ నెలకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలన్నారు.2013 భూసేకరణ చట్టం అమలు చేయాలని, రైతులకు, కౌలు రైతులకు, వ్యవసాయ కార్మికులకు నెలకు రూ. 10వేలు పింఛన్ పథకం అమలు చేయాలన్నారు.ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు గుత్తికొండ వెంకట కృష్ణారావు, కట్టా భాస్కరరావు, ఘంటా పాపారావు,కోనా శ్రీనివాసరావు,చేనేత కార్మిక సంఘం నాయకులు కడుపు కన్నయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారపల్లి రమణారావు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు జి.గోపి, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ నాయకులు కట్టా సత్యనారాయణ, ఎల్ఐసి ఏజెంట్స్ యూనియన్ నాయకులు కనకారావు, నవ్యాంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కె. సుందర రావు, ఆదివాసి భారత్ మహాసభరాష్ట్రఅధ్యక్షులు ఎం.రామిరెడ్డి,ఏఐటీయూసీ నాయకులుఏ. అప్పలరాజు, పి.రామకృష్ణారావు, బికేఎంయు నాయకులు బుగ్గల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపిఎస్ ఆర్టీసీ రీజనల్ బోర్డు చైర్మన్‌గా రెడ్డి అప్పలనాయుడు

మొదటిపేజి తరువాయి

పరిరక్షిస్తూ, ఏపీఎస్ ఆర్టీసీలో ఉన్న ఆస్తులను,ఏపీఎస్ఆర్టీసీ ద్వారా ప్రజలకు అందే సౌకర్యాలను ఎక్కడ ఏ విధమైన విఘాతం కలగకుండా చూస్తానని తెలిపారు.ఈ పదవిని నాకు ఇచ్చినటువంటి పవన్ కళ్యాణ్‌కి,నాదెండ్ల మనోహర్‌కి, చంద్రబాబు నాయుడుకి,నారా లోకేష్‌కి, జిల్లా జనసేన అధ్యక్షులుకొటికలపూడి గోవిందరావుకి,నాయకులు, పెద్దలు, కరాటం రాంబాబుకి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ముఖ్యంగా ఈకూటమి ఏర్పడిన దగ్గర్నుంచి నియోజక వర్గంలో కూటమి ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య(చంటి) నాయకులతో కోఆర్డినేషన్ చేస్తూ నడుస్తున్నారని, వారు ఏదైతే మాటను ఇచ్చారో మీకు వచ్చే పదవుల్లో మా పూర్తి సహాయ సహకారం ఉంటుందని రెడ్డి అప్పలనాయుడు పేర్కొన్నారు.

## ఏజెన్సీలో నాటుసారా తయారీపై ఉక్కుపాదం

మొదటిపేజి తరువాయి

పరుస్తున్నాని, సరిహద్దులలో విజిలెన్స్ నిఘాను పెంచామని స్పష్టం చేసారు. సరిహద్దులలో మరింత అప్రమత్తత ఉండాలని అబ్కారీ అధికారులను ఆదేశించారు. తన పరిశీలనలో ఎక్కడా గరిష్ట చిల్లరధర ఉల్లంఘనలు ఎదురు కాలేదని,ఎవరైనా ఇందుకు భిన్నంగా అధిక ధరలకు మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మారిన నిబంధనల మేంకు ఎంఆర్పి పాటించకపోతే ఒక సారి మాత్రమే జరిమానాకు అవకాశం ఉందని, రెండో సారి షాపు లైసెన్సును రద్దు చేస్తామని పేర్కొన్నారు. బెల్టు షాపులను సైతం అంగీకరించబోమని నిబంధనలకు భిన్నంగా జరిగే ఏ వ్యవహారాన్ని ఉపేక్షించ వద్దని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారని నిషాంత్ కుమార్ తెలిపారు. వివిధ కేసులలో సీజ్ చేసిన వాహనాలతో స్టేషన్ ప్రాంగణం నిండిపోగా, వాటిని నిబంధనల ప్రకారం తరలించటానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేసి అబ్కారీ స్టేషన్‌పరిసరాలను పరిశుభ్రంగా ఆదేశించామన్నారు.

## గత వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి వెనక్కి వెళ్ళింది

మొదటిపేజి తరువాయి

వెళ్లి గత టిడిపి ప్రభుత్వంలో చేపట్టి 70శాతం పూర్తి చేసిన ఎన్టీఆర్ బొండాడ వెంకటరాజు గుప్తమున్సిపల్ కళాక్షేత్రం,నారా చంద్రబాబునాయుడు ఉద్యాన వనం, అబ్దుల్ కలాం హెల్త్ పార్క్,గౌడశెట్టిబలిజ కళ్యాణ మండపం, షాదీ ఖానా, హిందూ స్మశాన వాటిక తదితర అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆయా పనుల పురోగతినిఅధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగామంత్రిరామానాయుడు మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులను గత వైసిపి ప్రభుత్వం పట్టించుకోకపోగా విధ్వంసానికి గురి చేసిందన్నారు. మరీ ముఖ్యంగా ఆహ్లాదకరంగా, సుందరవనంగా పూర్తి చేసిన హిందూ స్మశాన వాటికను సైతం పట్టించుకోకుండా విధ్వంసం చేశారన్నారు. ఆయా పనులను వంద శాతం పూర్తిచేసే ప్రజలకు అందించాలనే ఉద్దేశంతోనే వారానికి ఒకసారి పనుల పురోగతిని పరిశీలించి అధికారులు,ఆయా ఏజెన్సీలతో సమీక్షలు చేస్తున్నానని చెప్పారు. గత వైసిపి ప్రభుత్వం చేసిన పాపం వలన ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా ఈ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేలా ప్రత్యేక దృష్టి సారించినట్లు మంత్రి రామానాయుడు తెలిపారు.

# ఘనంగా న్యాయ సేవాధికారి సంస్థ దినోత్సవ వేడుకలు




**ఏలూరు,మేజర్‌న్యూస్ :** న్యాయ సేవాధికార సంస్థ దినోత్సవం సందర్భంగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ పురుషోత్తం కుమార్ అధ్యక్షతన శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనము నందు న్యాయ సేవాధికార సంస్థ దినోత్సవ వేడుకలను నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. పురుషోత్తం కుమార్ మాట్లాడుతూ గత నవంబర్ 9వ తేదీ నుండి నేటి వరకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా అనేక కార్యక్రమాలను జిల్లా న్యాయ సేవాధికార సంస్థలు చేపట్టాయని, లోక్ అదాలత్‌లు నిర్వహించడం, చట్టాల పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించటం, పేద ప్రజలకు, స్త్రీలకు, పిల్లలకు, విభిన్న ప్రతిభావంతులు, ప్రకృతి వైపరీత్యాలకు లోనైన ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందిస్తున్నామని తెలియజేశారు.

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా అనేక విస్తృత సేవలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థతో పాటు పది మండల లీగల్ సర్వీసెస్ కమిటీలు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని తెలియజేశారు. గత నవంబర్ 9వ తేదీ నుండి నేటి వరకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా 7670 కేసులను రాజీవ్ చేయడం జరిగిందని ఇందులో 6448 క్రిమినల్ కేసులు, 690 సివిల్ కేసులు, 532 మోటార్ వాహన ప్రమాద బీమా కేసులు మరియు 634 ప్రీ లిటిగేషన్ కేసులను రాజీవ్ చేయడం జరిగిందని తెలియజేశారు. అలాగే 155 మందికి ఉచిత న్యాయవాదిని ఏర్పాటు జరిగిందని, ఇతర కార్యక్రమాలను ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగిందని తెలియజేశారు.

రెండవ అదనపు జిల్లా పి.మంగాకుమారి మాట్లాడుతూ కేసులను త్వరగా పరిష్కరించడానికి, కక్షిదారులకు నాణ్యమైన సేవలు అందించడానికి ఈ న్యాయ సేవాధికార సంస్థలను ఏర్పాటు చేయడం జరిగిందని కావున కక్ష దారులు ఈ సేవలను ఉపయోగించుకుని కేసుల నుండి త్వరగా ఉపశమనం పొందాలని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె .రత్న ప్రసాద్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఐ శ్రీనివాసమూర్తి, అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ కె కె.వి. బులి కృష్ణ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎస్ వాసుదేవ్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మరియు పి.పి. కోనే సీతారాం, గవర్నమెంట్ న్యాయవాది బి.జె.రెడ్డి, ట్రైనీ మాస్టర్ టి. సుబ్బారావు, ప్యానల్ లాయర్లు, పారా లీగల్ వాలంటీర్లు, న్యాయవాదులు, విద్యార్థులు, కక్షిదారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూజివీడు ట్రిపుల్ ఐటీకి ఎన్టిపిసి నుంచి సిఎస్ఆర్ నిధులు రూ.12.17కోట్లు మంజూరు చేయండి

మొదటిపేజి తరువాయి

పలు సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారని, వాటిలో ముఖ్యంగా కాలం చెల్లిన అకడమిక్ లేబొరేటరీలు పనిచేయక పోవడంతో అవస్థలు పడుతున్నామని విద్యార్థులు తన వద్ద ప్రస్తావించారని ఎంపీ ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వాస్తవానికి విశ్వవిద్యాలయం ఏర్పాటు సమయంలో అందించిన ప్రయోగశాలలు అప్‌గ్రేడ్ కాలేదని, ప్రస్తుతం 90శాతం పరికరాలు సరిగా పనిచేయక పోవడం వల్ల విద్యార్థులకు నాణ్యమైన బోధన అందడం లేదని తన పరిశీలనలో గుర్తించినట్లు ఎంపీ మహేష్ కుమార్ ఆయనకు వివరించారు.ప్రయోగశాల పరికరాలను ప్రాధాన్యతా ప్రాతిపదికన కొనుగోలు చేసి అప్‌గ్రేడ్ చేయాల్సి ఉన్నందున ల్యాబొరేటరీ పరికరాలను సమకూర్చుకునేందుకు అవసరమైన నిధుల మంజూరుకు యూనివర్సిటీ అధికారులువిభాగాలవారీగా అంచనాలు రూపొందించారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. భౌతిక శాస్త్రం విభాగానికి రూ.9,62,580, కెమికల్ ఇంజనీరింగ్ రూ. 75,35,664, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ రూ.4,98,00,000, ట్రిపుల్‌ఈకి రూ.46,50,000, ఎంఎంఈకి రూ.1,33,89,400, ఈసీఈకి రూ.2,32,03,699, సివిల్ కి రూ.6,47,758, మెకానికల్ ఇంజనీరింగ్ రూ.11,17,39,355, కెమిస్ట్రీకి 8,09,980, డార్మిటరీ, కిచెన్ పునరుద్ధరణకు రూ.కోటి,అన్ని విభాగాలకు కలిపి రాజీవ్ గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ నూజివీడు ట్రిపుల్ ఐటీప్రయోగశాలల్లో పరికరాలను సమకూర్చడానికి రూ.12,17,39,355 మంజూరు చేయాలని ఎంపీ పుట్టా కోరారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఆరోగ్య, సంరక్షణ, నైపుణ్యాభివృద్ధి, మౌలిక సదుపాయాలు, సౌకర్యాలను మెరుగుపరచడంఎన్.టి.పి.సి లక్ష్యం కాబట్టి సహకారం అందించాలని ఎంపీ విన్నవించారు. నూజివీడు ట్రిపుల్ ఐటీ విద్యార్థులు తరఫున తానుచేసిన విజ్ఞప్తికి నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ గురు దీప్ సింగ్ సానుకూలంగా స్పందించారని ఎంపీ తెలిపారు.

## ఉచిత ఇసుక పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచేందుకు చర్యలు

మొదటిపేజి తరువాయి

రూ.14,800 లుగా ట్రాన్స్‌పోర్టర్స్ అంగీకరించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని ఇసుక వినియోగదారులు అధిక రవాణా చార్జీలు చెల్లించి ఇబ్బంది పడవలసిన అవసరం లేదని,జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన ఇసుక ఫెసిలిటేషన్ సెంటర్ నెంబర్లకు 93914 45753, 86682 91997, 81869 39223, 95501 75144, 80991 99883, 91820 37274లకు ఫోన్ చేసివాహనాన్ని ఇసుక రవాణాకు పొందవచ్చునని తెలిపారు. సంబంధిత వాహనంలో వినియోగదారుడు నేరుగా రీచ్ కు చేరుకుని ఆధార్‌కార్డు ద్వారా ఉచిత ఇసుకను లోడింగ్ చార్జీలతో పొందవచ్చునని జిల్లా కలెక్టర్ స్పష్టంచేశారు. ఈఅవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# విశ్వదుర్గేశ్వరి మాత ఆలయంలో భారీ అన్న సమారాధన




**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** తాడేపల్లిగూడెం నరసింహారావు పేటలో ఉన్న విశ్వ దుర్గేశ్వరి మాత ఆలయం వద్ద శ్రీదేవి శరన్నవరాత్ర మహోత్సవాలను పురస్కరించుకొని భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ముదునూరుపాడు పరిసర ప్రాంతాల్లోని 17 18 19 వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వలవల బాబ్జి, పట్టణ అధ్యక్షులు పట్నాల రాంపండు, సబ్బినీజు కృష్ణమోహన్ పలువురు మాజీ కౌన్సిలర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వలవల బాబ్జి మాట్లాడుతూ అన్ని దానాలలో కల్లా అన్నదానం గొప్పదని, అటువంటి అన్నదాన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరు కావడం ఆనందదాయకమైన అన్నారు. అన్నదానం నిర్వాహకులు కమిటీ ఛైర్మన్, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ గొర్రెల శ్రీధర్ మాట్లాడుతూ దాతలు పెద్ద సంఖ్యలో విరాళాలు ఇవ్వడమే కాకుండా తోడ్పాటు అందించారని అందువల్ల ఇంత వైభోగంగా కార్యక్రమం నిర్వహించగలిగామని తెలియజేశారు. గొర్రెల శ్రీధర్ ఆధ్వర్యంలో శ్రీ విశ్వదుర్గేశ్వరీ సమేత ఆనంద్ ఈశ్వర స్వామి వారి ఆలయంలో ప్రతి సంవత్సరం వైభవంగా జరుగుతున్న విజయదశమి మహోత్సవాలలో భాగంగా ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని పలువురు తెలియజేశారు. వలవల బాబ్జి, పూడి సత్తిబాబు, రౌతు నరసింహారావు పలువురు భక్తులు పెద్ద సంఖ్యలో విరాళాలు అందజేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు అన్నదానానికి కావలసిన పదార్థాలన్నీ అందజేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని గొర్రెల శ్రీధర్ తెలియజేశారు.

## మహిళల రక్షణ కోసం అభయ మహిళా రక్షక దళం






**ఏలూరు, మేజర్‌న్యూస్:** ఏలూరు జిల్లా వ్యాప్తంగా మహిళలు, చిన్నారుల రక్షణ, వారి భద్రతే ప్రధాన ధ్యేయంగా సమాజంలో మహిళలు, విద్యార్థినులు, చిన్నారులపై జరుగుతున్న లైంగిక దాడులు, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ ఇతర నేరాలు నుంచి రక్షణ కల్పించి వారికి సత్వర న్యాయం అందించేందుకు అభయ మహిళా రక్షక మహిళ పోలీసు సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారు.జిల్లా ఎస్పీ కే ప్రతాప్ శివ కిషోర్ ప్రారంభించిన అభయ మహిళ రక్షక యాప్ గురించి విద్యార్థినిలకు అవగాహన కల్పించారు.మహిళలపై బాలికలపై జరిగే నేరాలు తగ్గించడానికి, మహిళల రక్షణ కొరకు మహిళా పోలీస్ సిబ్బంది కళాశాలలు, పాఠశాలలు, బస్టాండ్లు, రైల్వే స్టేషను పబ్లిక్ ప్లేసెస్‌లో గస్తీ తిరుగుతూ 112 టోల్ ఫ్రీ నెంబరు వాట్స్ అప్ నెంబర్ 9550351100 ద్వారా ఏదైనా ఫిర్యాదు అందుకున్న వెంటనే 10 నిమిషాలలో అభయ మహిళా రక్షక దళం సంఘటనా స్థలానికి చేరుకొని అసాంఘిక కార్యకలాపాలు పాల్పడే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటారని ప్రజలకు భరోసా కల్పించారు అభయ మహిళా రక్షక దళ సభ్యులు.

## బెల్టు షాపులపై ఎక్సైజ్ అధికారులు దాడి

**పోడూరు,మేజర్ న్యూస్:** పోడూరు మండలంలో గుమ్ములూరు గ్రామ నందు బెల్ట్ షాపు నిర్వహిస్తున్న డి.చిన్న వెంకట సత్యనారాయణ, ఇదే మండలంలో రావిగొప్పు గ్రామానికి చెందిన ఏ వెంకటశెట్టిల పాలకొల్లు ఎక్సైజ్ శాఖ సీఐ మద్దాల శ్రీనివాస్, ఎస్సైలు మహే ష్,రఘులు దాడి చేసి 14 మద్యం బాటిలను స్వాధీన పరుచుకుని వారిని అరెస్టు చేశారు.

## డిస్కస్ త్రో పోటీలకు జార్కండ్ వెళ్లే క్రీడాకారిణికి సహకారం




**చింతలపూడి, మేజర్ న్యూస్:** చింతలపూడి గ్రామానికి చెందిన విశ్వనాథ రావు సూర్య నారాయణ కుమార్తె భార్గవి నేషనల్ అథ్లెటిక్స్ డిస్కస్ త్రో అండర్ 19 పోటీలలో పాల్గొనడానికి జార?ండ్ రాష్ట్రంలో రాంచీ వెళ్ళడానికి అవసరమైన ఖర్చుల నిమిత్తం రూ.13,వేల 500 రూపాయలు చింతలపూడి రాయల్ క్లబ్ వారు అందచేశారు.

ఆల్ ఇండియా స్థాయిలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్వహించిన అథ్లెటిక్స్ అండర్ 18 పోటీలలో జావెలిన్ త్రో, షాట్ పుట్ రెండింటిలో బంగారు పతకాలు సాధించింది. రాష్ట్ర స్థాయి జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జావెలిన్ త్రో పోటీలలో కంచు పతకం సాధించింది. రాష్ట్ర స్థాయి సౌత్ జోన్ జావెలిన్ త్రో పోటీలలో కంచు పతకం సాధించింది.

ఈ కార్యక్రమంలో రాయల్ క్లబ్ అధ్యక్షుడు ఊసా సుబ్బారావు,సెక్రటరీ కురిసెట్టి విజయ్ కుమార్, ట్రెజరర్ ఆకుల రమేష్,గౌరవ అధ్యక్షులు కొండపల్లి శేషగిరిరావు, గంధం శ్రీనివాస రావు, గంధం రామ మోహన రావు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ సోషల్ మీడియా యాక్టివిస్టుల పై దాడులను అరికట్టండి

**- ముదునూరి ఆధ్వర్యంలో ఎస్పీకి ఫిర్యాదు**



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా వైసీపీ సోషల్ మీడియా యాక్టివిస్టులపై జరుగుతున్న దౌర్జన్యాని కండిస్తూ శని వారం వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ముదు నూరి ప్రసాద్ రాజు ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. భీమవ రంలోని ఎస్.పి కార్యాలయంలో ఎస్.పిని కలిసి వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై జరుగుతున్న దాడులను తక్షణమే అరికట్టాలని డిమాండ్ చేసారు. అరెస్ట్ చేసిన వై.సి.పి సోషల్ మీడియా యాక్టివిస్టులనుతక్షణమే విడుదల చెయ్యాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలోమాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు,నరసాపురం పార్లమెంట్ ఇంచార్జ్ గూడూరి ఉమాబాల,ఎం.ఎల్.సి కవురు శ్రీనివాస్, ఉండి నియోజికవర్గ ఇంచార్జ్ పి.వి.ఎల్. నరసింహరాజు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ఉపాధ్యక్షుడుగా ఖండవల్లి శేఖర్ మాదిగ నియామకం



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు పాలకొల్లు నియోజకవర్గ ఎంఎస్పి మహాజన సోషలిస్టు పార్టీ అధ్యక్షులుగా ఉల్లం పర్తి ప్రభాకర్ మాదిగ ను నియమించిన జిల్లా ఎం ఎస్ పి అధ్యక్షులు పలివేల ఫైడియ్య మాదిగ దీనితో పాటు పాలకొల్లు పట్టణ ఎంఎస్పి అధ్యక్షులుగా పసుపులేటి నందా బాబు మాదిగను పట్టణ ఉపాధ్యక్షుడుగా ఖండవల్లి శేఖర్ మాది గను నియమించి నియామక పత్రాలు అందజేశారు,ఈ కార్యక్ర మంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి పసుపులేటి చిన్ని బాబు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ రత్నరాజు మాదిగ. జిల్లా యువసేన మాజీ అధ్యక్షులు పసుపులేటి రాజేష్ ఖన్నా మాదిగ. నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు తెన్నేటి రాజు మాదిగ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

### స్వర్ణాంధ్ర కళాశాలలో ఇంటర్ కాలేజ్ కరాటే పోటీలు




**నరసాపురంరూరల్,మేజర్‌న్యూస్:** మండలంలోని సీతారాం పురంలో గల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం జేఎన్టీయూకే పరిధిలోని విద్యార్థులకు ఇంటర్ కాలేజ్ కరాటే పోటీలు నిర్వహించారు. ఈ క్రీడా పోటీల నుండి సౌత్ వెస్ట్ జోన్‌కి జేఎన్టీయూకే తరపున టీములను ఎంపిక చేశారు. డిసెంబర్ 3 నుండి 7 వరకు జాతీయ స్థాయిలో జరిగే పోటీలలో జేఎన్టీయూ కే తరపున వీరు పాల్గొంటారు. 11 కాలేజీలకు చెందిన మెన్ అండ్ ఉమెన్ టీములు పాల్గొన్నాయి. యూనివర్సిటీ అబ్జర్వర్‌గా డాక్టర్ పి.సత్యనారాయణ రాజు,అఫీషియల్స్‌గా ఏకెఏఫ్ ఫెడరేషన్ సెక్రటరీ వి ప్రవీణ్, ఎస్.సుభాన్ పాల్గొన్నారు. పోటీలలో గెలుపొందిన వారికి కళాశాల ఛైర్మన్ కె.వి సత్యనారాయణ, కోశాధికారి కొండవీటి త్రినాథ్, డైరెక్టర్ అద్దాల శ్రీహరి,పులపర్తి వెంకటేశ్వరరావు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కరాటే ట్రైనర్ ఆదినారాయణ,పిడి కెవెన్ఈయన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసమే ఆయుధంగా ముందుకు సాగాలి

**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** జీవితంలో ఎన్ని సమస్యలు ఎదురైనా ఆత్మవిశ్వాసమే ఆయుధంగా ముందుకు సాగాలని విశాఖపట్నానికి చెందిన ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ బి.రవికాంత్ విద్యార్థులకు సూచించారు. ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్ ఆచార్యులు, డాక్టర్ ఎన్.వి.రమణారావు, రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో డీన్ స్టూడెంట్స్ వెల్ఫేర్ డాక్టర్ జీబి వీరేష్ కుమార్ పర్యవేక్షణలో రెండు రోజులపాటు నిర్వహించనున్న మీట్ యువర్ కౌన్సిలర్ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో డాక్టర్ రవికాంత్ మాట్లాడుతూ ప్రస్తుత జీవన విధానంలో చోటు చేసుకు ంటున్న ఎన్నో మార్పులతోపాటు చదువు, పరీక్షల కారణంగా కొంతమంది విద్యార్థులు తీవ్రఒత్తిడి, గందరగోళానికి గురై మానశిక కుంగుబాటుకు గురువుతున్నారని తెలిపారు. ఏ పని చేస్తున్న ఏకాగ్రత లేకపోవటం, కోపం,చికాకు,ఆందోళన వంటి అంతులేని నైరశ్యానికి లోనవుతారన్నారు. మానసిక ప్రశాంతత కోసం ప్రతి విద్యార్థి యోగా, వ్యాయామం, పరుగు, నడకకు నిత్యం కొంత సమయాన్ని కేటాయించాలని చెప్పారు. పుస్తకాలు



చదవటం, సంగీతం వినడం ద్వారా మెదడు చురుగ్గా పనిచేయడం తోపాటు మానసిక ప్రశాంతతను కలుగజేస్తుందని సూచించారు. జీవితంలో ఎదురయ్యే సవాళ్లు,సమస్యలను అధిగమించ దానికి అవసం మైన మనోధైర్యాన్నిస్తుందని వివరించారు. విద్యార్థుల వ్యక్తిగత,వృత్తికి సంబంధించిన సమస్యలపై విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు.

# అగ్ని బాధిత కుటుంబానికి అండగా రఘురామ్





**– రూ.10 వేలు ఇంటికి రేకులు అందిస్తామని హామీ ఇచ్చిన వడ్డీ**

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెం మండలం కొండ్రుపోలు గ్రామంలో 6 తేదీన జరిగిన అగ్ని ప్రమాద ప్రదేశాన్ని వైఎస్ఆర్సిపి రాష్ట్ర రైతు విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డీ రఘురాం నాయుడు పరిశీలించారు. ప్రమాదంలో సర్వం కోల్పోయిన జలపర్తి రాజు కుటుంబ సభ్యులను పరామర్శించారు. తక్షణ సాయంగా 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇంటి నిర్మాణానికి తాటాకులతో రక్షణ ఉండదని కావున కావలసిన సిమెంట్, ఐరన్ రేకులు అందిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వడ్డీ రఘురామ్ మాట్లాడుతూ కూలి పని చేసుకుంటూ జీవిస్తున్న సామాన్య కుటుంబంలో ఎలాంటి ప్రమాదం జరగడం బాధాకరమని అన్నారు. విద్యుత్ అధికారులు నిరుపేదనుండే ప్రదేశాల్లో పరిశీలించి ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. రాజకీయాలకతీతంగా అగ్ని బాధిత కుటుంబానికి ఆదుకోవాలన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ తరఫునఅండగా ఉంటామనివారికి హామీఇచ్చారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ ముత్యాల ఆంజనేయులు, మకరాజు సతీష్, మాకిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, రెడ్డిరమేష్,ఎంపీటీసీలు మార్లపుడి సుబ్బారావు,దరపురెడ్డి శ్రీనివాస్, వీరమల్ల వెంకన్న, కాసాని పండు, బొగిల్లి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డులో మద్యం దుకాణం వద్దు : చిన తాడినాడ గ్రామస్థులు





**కైకలూరు,మేజర్ న్యూస్,** కైకలూరు మండలం ఆలపాడు చిన తాడినాడ గ్రామ సరిహద్దులో ఏర్పాటు చేస్తున్న మద్యం దుకాణాన్ని అడ్డుకున్న చిన తాడినాడ గ్రామస్థులు, ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ ప్రధాన రహదారి అయినటువంటి ఈ ఉప్పుటేరు నుండి తాడినాడ వెళ్ళే ఆర్ అండ్ బి రోడ్డు పక్కన మద్యం దుకాణాన్ని ఏర్పాటు చేస్తే స్కూల్ విద్యార్థులు గానీ, మహిళలు గానీ ఇబ్బందులకు గురవుతారని, రాత్రి సమయంలో మద్యం సేవించడానికి వాహనాలు నిలపడం వలన ఆక్సిడెంట్ అయ్యే అవకాశాలు ఉన్నాయి కావున ఇక్కడ మద్యం దుకాణం పెట్ట రాదు అని ఆందోళన నిర్వహించారు. సర్పంచ్ ఏసుబాబు మాట్లాడుతూ మహిళలు పనులకు వెళ్ళాలన్న, పిల్లలు స్కూల్ కు వెళ్ళాలన్న ఇలా ప్రతి ఒక్కరూ తమ పనుల నిమిత్తం వెళ్ళే ప్రధాన మార్గం ఇదే కాబట్టి ఇక్కడ మద్యం దుకాణం ఏర్పాటు చేస్తే మహిళలు, స్కూల్ విద్యార్థులు ఇబ్బందులకు గురవుతారు. మా గ్రామానికి బస్సు సౌకర్యం కూడా లేదు, పనులకు వెళ్ళే మహిళలు రాత్రి పూట ప్రయాణం చేస్తారు దానివలన ఇబ్బంది పడుతారు అని అన్నారు. ఈ సందర్భంగా సురేష్ రాజు , సుబ్బరాజు మాట్లాడుతూ ఉప్పుటేరు సెంటర్ నుండి చిన తాడినాడ, విబరాంపురం, పెద తాడినాడ మీదుగా పెదలంక వరకు చాలా మంది మహిళలు ప్రయాణిస్తూ ఉంటారు, ఇక్కడ రోడ్డు వెడల్పు తక్కువ మద్యం ప్రియులు రోడ్ల పైనే వీరంగం చెయ్యటమే కాకుండా వాహనాలు నిలపడం వలన ఎదురెదురు వాహనాలు తప్పు కొనుటకు ఇబ్బంది పడుతారు, మహిళలు, స్కూల్ విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతారు దీనిని దృష్టిలో పెట్టుకొని మద్యం దుకాణం నిషేధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిన తాడినాడ,సర్పంచ్ గండికోట ఏసుబాబు, జంపన వెంకట పెద్దిరామరాజు (చిన్న రాము) జంపన సురేష్ రాజు, జంపన సుబ్బరాజు, ప్రతి ఆనందరాజు,శీలం ప్రసాదు, సౌర ఆనంద్, మోర మణి, కొల్లాటి శ్రీను,కొల్లాటి పెద్దిరాజు,రామకృష్ణ, బుర్ర శీను, పేరుమాల్ల సుబ్బారావు, పెద తాడినాడ విబరాంపురం తదితర గ్రామస్థులు, మహిళలు పాల్గొన్నారు.

# అందరికీ మంచి చేయాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే బడేటి చంటి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** వైసీపీ రాక్షస పాలనలో అన్ని వర్గాల వారు ఇబ్బందులకు గురైయ్యారని, అయితే కూటమి ప్రభుత్వం అందరికీ మంచి చేయాలన్న తలంపుతో పనిచేస్తోందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. కార్పొరేషన్ కాంట్రాక్టర్లకు రావాల్సిన బిల్లుల విషయంలో ఎటువంటి తాత్సారం లేకుండా నిబంధనల మేరకు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఏలూరు పవర్ పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఏలూరు నగరపాలక సంస్థ కాంట్రాక్టర్లు ఎమ్మెల్యే చంటిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో చేసిన పనులు ఇంతవరకు బిల్లులు చెల్లించలేదని, ఈ విషయంలో పెద్ద మనసుతో ఆలోచించి బిల్లులు త్వరితగతిన మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. కూటమి ప్రభుత్వంలో కక్షసాధింపు విధానాలు ఉండవని, నిబంధనల మేరకు కాంట్రాక్టర్లకు త్వరితగతిన బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకుంటానన్నారు. ఈ విషయంలో ఎవరూ అపోహలకు గురికావొద్దని సూచించారు. కాగా ఇటీవల ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి నాణ్యతా ప్రమాణాలతో పూర్తిచేసేందుకు కాంట్రాక్టర్లు ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందించాలని ఎమ్మెల్యే సూచించారు. ఎక్కడా నాసి రకం పనులు కనిపించకుండా యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు పూర్తిచేయాల్సిన బాధ్యత కాంట్రాక్టర్లపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పెద్దిబోయిన శివప్రసాద్, ఇసుకపల్లి తాతారావు, పలువురు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నాయకర్ ఆధ్వర్యంలో ఆకేన పుట్టినరోజు వేడుకలు



**నర్సాపురం,మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే బొమ్మిడినాయకర్ ఆధ్వర్యంలో జనసేనపార్టీ మండలశాఖ అధ్యక్షులు ఆకేనచంద్రశేఖర్ పుట్టిన రోజు వేడుక పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ అభివృద్ధి కోసం పనిచేసిన చంద్రశేఖర్ పుట్టినరోజు వేడుక పార్టీ కార్యాలయంలో చేసుకోవటం శుభ పరిణామం అన్నారు. అనంతరం కేకు కట్ చేయించి తినిపించారు.

ఈ కార్యక్రమంలో పట్టణఅధ్యక్షులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, బందెలరవీంద్ర, నిప్పులేటి తారక రామారావు, పోలిశెట్టి సాంబ, ఒడుగు యేసు, దావీదు, గంటా కృష్ణ తదితరులు పాల్గొని చంద్రశేఖర్‌ను అభినందించారు.

## కూటమి ప్రభుత్వంలో నరసాపురానికి సముచిత స్థానం : రామరాజు



**నర్సాపురం,మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ అభివృద్ధి కోసం, పార్టీ కష్టకాలంలో వెన్నంటు ఉండి నడిపించిన మాజీ శాసనమండలి చైర్మన్ ఎంఏ షరీఫ్ కు నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యత లభించిందని నియోజకవర్గ ఇన్చార్జి పొత్తూరి రామరాజు అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. క్యాబినెట్ హోదా కలిగిన మైనార్టీ ఎఫైర్స్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా షరీఫ్‌ను నియమించటం శుభ సూచికమన్నారు. జనసేన పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు కాపు కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైనందుకు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు నరసాపురం తెలుగుదేశం పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఎంఏ షరీఫ్, కొత్తపల్లి సుబ్బారాయుడు నియామకం పట్ల తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు, జనసేన రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పులపర్తి వెంకటేశ్వరరావు, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ మేకల సతీష్ శుభాకాంక్షలు తెలిపారు. విలేకరుల సమావేశంలో కొల్లు పెద్దిరాజు,జక్కం శ్రీమన్నారాయణ,వాటాడి ఉమామహేశ్వరరావు, గుబ్బల నాగరాజు,పొన్నాల నాగబాబు,పెండ్ర శ్రీనివాస్, అధికారి అనంతరామారావు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు ఆలకించిన మంత్రి రామానాయుడు



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** స్థానిక కార్యాలయంలో మంత్రి రామానాయుడును పెద్ద సంఖ్యలో జనం వచ్చి కలిసారు. ప్రతి ఒక్కరు గ్రామ,వార్డు సమస్యలతో పాటు వ్యక్తిగత సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ప్రతిఒక్కరినీ మంత్రి రామానాయుడు ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలను ఆలకించి పరిష్కార దిశగాచర్యలు తీసుకున్నారు. మరికొన్నింటికి సంబంధిత శాఖ అధికారులు ఆదేశాలు ఇచ్చారు. ఆరోగ్య సమస్యలపై వచ్చిన వారికి నేనున్నానంటూ భరోసా ఇస్తూ అవసరమైన విధంగా ఆదేశాల ఇచ్చారు.

# తల్లికి వందనం లేదు కానీ నాన్నకు ఇంధనం ఇచ్చారు

## ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు సమరశీల పోరాటాలు
## ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శివారెడ్డి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శివారెడ్డి పిలుపునిచ్చారు.శనివారం ఏఐఎస్ఎఫ్ ఏలూరు జిల్లా ప్రథమ మహాసభ డి. శివకుమార్ అధ్యక్షతన జరిగింది. తొలుత ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఆర్ఆర్ పేట, మున్సిపల్ పార్కు నుండి ఏఐఎస్ఎఫ్ ప్రథమ మహాసభ సభ ప్రాంగణం స్ఫూర్తి భవన్ వరకు ర్యాలీ జరిగింది. అనంతరం సిపిఐ ఏలూరు జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనం వద్ద ఏఐవైఎఫ్ పతాకాన్ని ఏలూరు జిల్లా మాజీ కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య ఆవిష్కరించారు.అనంతరం జరిగిన ఏఐఎస్ఎఫ్ ప్రథమ మహాసభలో కె.శివారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యను కాషాయీకరణ, కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణ చేయడానికి ప్రయత్నిస్తుందని ఆరోపించారు. నూతన విద్యా విధానం పేరుతో అమలు చేస్తున్న విధానాల వల్ల రాష్ట్రంలో, దేశంలో 25 లక్షల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, ఉన్నత పాఠశాలాలు మూత వేయడానికి కుట్ర పన్నుతుందని విమర్శించారు. ఈ కారణంగా నూతన విద్యా విధానాన్ని ఏఐఎస్ఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు.సీట్ల కోత కారణంగా కేంద్ర విశ్వవిద్యాలయాలలో పేద విద్యార్థులు విశ్వవిద్యాలయ చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పాఠశాలలు ప్రారంభమై ఆరు నెలలు కావస్తున్న తల్లికి వందనం,ఫీజు రియంబర్స్మెంట్ పథకం నేటికీ అమలు కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.తల్లికి వందనం కార్యక్రమం అమలు చేయకుండా మద్యం పేరుతో నాన్నకు ఇంధనం కార్యక్రమం మాత్రం తక్షణం అమలు చేసి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎం సాయి కుమార్ మాట్లాడుతూ పాలకులు విద్యారంగానికి తూట్లు పొడుస్తూ కార్పొరేట్ రంగానికి ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. ఏఐవైఎఫ్ జిల్లా మాజీ కార్యదర్శి, సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై చదువుతూ పోరాడాలని, చదువు కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.దేశ స్వాతంత్రం కోసం నూనూగు మీసాల వయసులో ప్రాణాలు అర్పించిన భగత్ సింగ్,రాజ్ గురు,సుఖదేవ్‌లను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాల న్నారు.ఈ కార్యక్రమంలో డి.శివకుమార్,యర్రా మధు, నాని,అశోక్ కుమార్, లోకేశ్వరి,లావణ్య, రాజ్యలక్ష్మి, శాంతి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఆర్ పేట బ్రాంచిని సందర్శించనున్న కేంద్ర పెన్షనర్ల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మంజు గుప్తా

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** పెన్షన్,పెన్షనర్ల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మంజు గుప్తా ఈనెల 13వ తేదీన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆర్ఆర్ పేట బ్రాంచిని సందర్శిస్తారని లీడ్ బ్యాంక్ మేనేజర్ డి.నీలాద్రి తెలిపారు.
పింఛనుదారులందరూ తమజీవిత ధృవీకరణ పత్రాలను సమర్పించడా నికి ఈకేంద్రాన్ని సందర్శించ వచ్చునన్నారు. ఇంతకు ముందు, జీవిత ధృవీకరణ పత్రాలను భౌతిక రూపంలో సమర్పించాల్సి ఉండేదని, దీని కోసం పింఛనుదారులు గంటల తరబడి బ్యాంకుల వెలుపల క్యూలలో నిలబడాల్సి వచ్చేదని తెలిపారు. అయితే ప్రస్తుతం డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ ను ప్రమోట్ చేస్తున్న దృష్ట్యా ఇప్పుడు వారి గృహాల సౌకర్యం నుండి ఒక బటన్‌ను క్లిక్ చేయడం ద్వారా ఇది సాధ్యమైం దన్నారు.ఆండ్రాయిడ్ మొబైల్‌లను ఉపయోగించి ఫేస్ అథెంటికేషన్ ద్వారా లైఫ్ సర్టిఫికేట్‌ను సమర్పించే ప్రక్రియలో, ఆధార్ నంబర్, ఓటిపి కోసం మొబైల్ నంబర్, పిపివో నంబర్, బ్యాంక్/పోస్టాఫీసులో ఖాతానంబర్‌కు సంబంధించిన వివరాలు మొదటిసారిగా అవసరమ న్నారు. పింఛనుదారులందరూ తమ జీవిత ధృవీకరణ పత్రాలను డిజిటల్ మాధ్యమం ద్వారా సమర్పించేందుకు ఈ కేంద్రాన్ని సందర్శించాలని పెన్షన్ శాఖ కోరినట్లు ఆయన తెలిపారు.

# ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వాలు డైవర్ట్ పాలిటిక్స్ ఆపి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని సిపిఎం ఏలూరు నగర కార్యదర్శి పి కిషోర్ డిమాండ్ చేశారు.సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సమస్యలపై చేపట్టిన ప్రజా పోరు యాత్ర ఏలూరు నగరంలో 2 టౌన్ ప్రాంతంలో జరిగింది. తంగెళ్ళమూడి తాపీ మేస్త్రి కాలనీ కుమ్మరి రేవు లంకపేట రాణి నగర్ ఇజ్రాయిల్ పేట ముస్లిం బజార్ కంద్రిక గూడెం చోడిదిబ్బ ప్రాంతాల్లో జరిగిన స్ట్రీట్ మీటింగ్లలో సిపిఎం ఏలూరు నగర కార్యదర్శి పి కిషోర్ మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు అయిన కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. ఐదు నెలలు కావస్తున్న ఇసుక సమస్య పరిష్కారం కాక నిర్మాణరంగం ఇబ్బందులు ఎదుర్కొంటుందని అన్నారు. నిర్మాణ రంగంలో లక్షల మంది కార్మికులకు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ పథకాలలో మూడు గ్యాస్ సిలిండర్లు ప్రకటించటం తప్పితే, మరి ఏ ఇతర పథకాన్ని ప్రభుత్వం ఇంతవరకు అమలు చేయలేదని అన్నారు. పైగా గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన మద్యం పాలసీ తీసుకొచ్చి ఊరుర బెల్ట్ షాపులు పెంచుతుందని విమర్శించారు. మద్యం, డ్రగ్స్, మత్తు పదార్థాల వల్ల రాష్ట్రంలో ప్రతిరోజు ఏదో ఒక ప్రాంతంలో మహిళలు ,చిన్నపిల్లలు మీద సైతం అత్యాచారాలు హత్యలు జరుగుతున్నాయని అన్నారు. చిత్తూరులో మద్యం మత్తులో మూడు సంవత్సరాల చిన్నపిల్లపై అత్యాచారం జరిపి, హత్య చేసిన ఘటనే దీనికి నిదర్శనం అన్నారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని స్వయంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రకటించడం రాష్ట్రంలో శాంతి భద్రతలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చని అన్నారు. మరో ప్రక్క వంట నూనెలు, కూరగాయలు, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అందుతున్నాయని వీటిని అరికట్టడంలో ప్రభుత్వం విఫలం చెందిందని విమర్శించారు. మద్యం లిక్కర్ 99 రూపాయలకే అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, వంట నూనెను ఆరకంగా ధర తగ్గించి ఎందుకు అందించలేకపోతుందని ప్రశ్నించారు. కాబట్టి నిత్యవసర సరుకుల ధరలను అరికట్టాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మరల జమిలి ఎన్నికల గ్రామాకు తెరతీసిందని అన్నారు. జమలి ఎన్నికలు వల్ల ఆయా రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని, ఇది తెలుగుదేశం, జనసేన పార్టీలు గుర్తించాలని హెచ్చరించారు. దేశంలో కేంద్రం పెత్తనం పెరిగితే ఫెడరల్ వ్యవస్థలో రాష్ట్ర ప్రభుత్వాల ప్రజాస్వామ్య హక్కులు కు భంగం కలుగుతుందని గుర్తించాలని హితవు పలికారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా, జమిలి ఎన్నికలు తిరుపతి లడ్డు కల్తీ, సోషల్ మీడియాలో దుష్ప్రచారం పేరుతో డైవర్ట్ పాలిటిక్స్ కు పాల్పడుతున్నారని ఎద్దేవా చేశారుఏలూరు నగరంలో శివారు ప్రాంతాల్లో ఇళ్ల పట్టాలు, రోడ్లు, డ్రైనేజీలు, వీధిలైట్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఏలూరు పట్టణప్రజలు కుక్కలు దోమలు, పందులు బెడద ఎదుర్కొంటున్నారని తెలిపారు. నగరంలో విపరీతంగా పెరిగిన ట్రాఫిక్ సమస్య, వర్షాలు వస్తే డ్రైనేజీ వ్యవస్థతో సతమతమవుతున్నారని అన్నారు. నగరంలోని ప్రజలకు మంచినీరు అందటం లేదని కొనుక్కొని త్రాగవలసి వస్తుందని విమర్శించారు. కాబట్టి మున్సిపల్ కార్పొరేషన్ ఆర్ఓ సిస్టం ద్వారా రెండు రూపాయలకే 20 లీటర్లు మినరల్ వాటర్‌ను ప్రతి ఇంటికి అందించాలని డిమాండ్ చేశారు.సిపిఎం పార్టీ ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న ప్రజా సమస్యలపై ఈ ప్రజా పోరు కొనసాగిస్తూనే ఉంటుందని అన్నారు దానిలో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం ప్రజా సమస్యలపై ఈ ప్రజా పోరు యాత్ర చేపట్టిందని తెలిపారుఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు బి జగన్నాథరావు ఎం అరుణకుమారి ,ఏ శ్యామల రాణి జి శారద ,ఏసుబాబు,ఎంఎస్సాక్,జెగోపి,ఎస్‌సత్యనారాయణ,మీసాల సత్యనారాయణ చల్లా పైడయ్య, పి సత్తిరాజు, కె ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## బాణసంచా పేలుడు ఘటనలో మరొకరు మృతి

**ఏలూరు, మేజర్‌న్యూస్:** ఏలూరు తూర్పు వీధి గౌరమ్మ గుడి వద్ద టపాసులు పేలుడు ఘటనలో చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందారు.టపాసులు పేలిన ప్రదేశంలో నిలబడి మాట్లాడుకుంటున్న వ్యక్తులలో మల్ల పెద్దిరాజు అనే వ్యక్తి చికిత్స పొందుతూశనివారం మృతి చెందాడు.

## పోగొట్టుకున్న రూ.3లక్షలు తిరిగి బాధితులకు అప్పగించిన పోలీసులు



**భీమడోలు,మేజర్ న్యూస్:** బ్యాంకులోరూ.3 లక్షల డబ్బు డ్రా చేసి తీసుకెళ్తున్న సమయంలో మహిళ వద్ద నుండి గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించిన విషయంపై భీమడోలు పోలీస్ వారికి రిపోర్ట్ ఇచ్చిన వెంటనే స్పందించి మూడు రోజులలో బాధిత మహిళ పోగొట్టుకున్న 3లక్షల అందించిన భీమడోలు పోలీస్ సిబ్బంది భీమడోలు, భీమడోలు బ్యాంకులో ఒక మహిళ 3 లక్షలు డబ్బులు డ్రా చేసి తీసుకొస్తుండగా డబ్బులు కొట్టేసిన దొంగలు.వెంటనే భీమడోలు పోలీసులు కంప్లైంట్ ఇవ్వగా మూడు రోజుల్లో 3 లక్షల రూపాయలు దొంగిలించినటువంటి ముద్దాయిని అదుపులోనికి తీసుకుని అతని వద్ద నుండి డబ్బులు రికవరీ చేసి బాధితురాలికి అప్పగించిన భీమడోలు సీఐ విల్సన్. పోలీసులకు ధన్యవాదాలు చెప్పిన బాధితురాలు.

## చెరువు పై అల్లర్లు సృష్టించిన వారిని వదిలే ప్రసక్తి లేదు

**- మాజీ శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు**



**కైకలూరు, మేజర్ న్యూస్,** గత కొంతకాలంగా వివాదాల్లో నడుస్తున్న చేపల చెరువుపై నియోజకవర్గ రైతులు కమిటీ సభ్యులు సంబంధించి సీతారామ ఫంక్షన్ హాల్ నందు మాజీ శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. 100 ఎకరాలను ఈ పరిస్థితిలో డిఎన్ఆర్ తనయులు దూలం వినయ్ కుమార్,దూలం శ్యాము కలిసి తీసుకున్న లీజు అంశాలను రైతుల నుండి కమిటీ సభ్యులకు వివరించారు. మమ్మలని ఎవరు బెదిరించి చెరువు తీసుకోలేదు అని మాకు ఇష్టపూర్వకంగానే చేపల చెరువు లీజుకు ఇచ్చమని తెలియజేశారు. లీజు అమౌంట్ బ్యాంకు ద్వారా అకౌంట్ లో వేయటం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు మాట్లాడుతూ 100 ఎకరాల చేపల చెరువు పై నలుగురు రైతులు, పార్టీ కండువాళ్ళతో కొందరు చెరువు పై అల్లరి చేసి చెరువులోని చేపలను మూడు రోజులపాటు ఇష్టం వచ్చినట్టుగా పట్టుకెళ్ళారు. నీచమైన సాంప్రదాయానికి దారితీస్తుందని చెరువు పై చేప పిల్లలు ట్రాక్టర్ ఇతర సామాగ్రి ఎవరు పట్టుకెళ్లారు తేల్చి కఠిన శిక్షించాలని కమిటీని కోరారు. అల్లర్లు గొడవలు సృష్టిస్తున్న వారికి సపోర్టుగా పోలీసులు, ప్రస్తుతం ఎమ్మెల్యే సమర్థిస్తున్నారని మండిపడ్డారు. ఒకే పార్టీ అధికారంలో శాశ్వతంగా ఉండబోదని రాబోయే రోజుల్లో కచ్చితంగా గుణపాఠం చెప్తానని మాపై అక్రమ కేసులు పెట్టిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

# ఘనంగా న్యాయ సేవాధికారి సంస్థ దినోత్సవ వేడుకలు




ఏలూరు,మేజర్ న్యూస్: న్యాయ సేవాధికార సంస్థ దినోత్సవం సందర్భంగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,జిల్లా ప్రధాన న్యాయమూర్తి పురుషోత్తం కుమార్ అధ్యక్షతన శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనం నందు న్యాయ సేవాధికార సంస్థ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ మాట్లాడుతూ చట్టాల పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి,పేద ప్రజలకు, స్త్రీలకు,పిల్లలకు,విభిన్న ప్రతిభావంతులు,ప్రకృతి వైపరీత్యాలకు లోనైన ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందిస్తున్నామని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా అనేక విస్తృత సేవలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థతో పాటు 10 మండల లీగల్ సర్వీసెస్ కమిటీలు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. గత అక్టోబర్ 9వ తేదీ నుండి ఇప్పటి వరకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా 7670 కేసులను రాజీవ్ చేయడం జరిగిందని ఇందులో 6448 క్రిమినల్ కేసులు, 690 సివిల్ కేసులు,532 మోటార్ వాహన ప్రమాద బీమా కేసులు,634 ప్రీ లిటిగేషన్ కేసులను రాజీవ్ చేయడం జరిగింది. అలాగే 155 మందికి ఉచిత న్యాయవాదిని ఏర్పాటు జరిగిందని,716 న్యాయ విజ్ఞాన సదస్సులు,ఇతర కార్యక్రమాలను ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. రెండవ అదనపు జిల్లా జడ్జి పి.మంగా కుమారి మాట్లాడుతూ కేసులను త్వరగా పరిష్కరించడానికి, కక్షిదారులకు నాణ్యమైన సేవలు అందించడానికి ఈ న్యాయ సేవాధికార సంస్థలను ఏర్పాటు చేయడం జరిగిందని,కావున కక్ష దారులు ఈ సేవలను ఉపయోగించుకుని కేసుల నుండి త్వరగా ఉపశమనం పొందాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్,ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఐ శ్రీనివాసమూర్తి, అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ కె కె.వి.బులి కృష్ణ,ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎస్.వాసుదేవ్,బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్,పి.పి.కోనే సీతారాం,గవర్నమెంట్ న్యాయవాది బి.జె.రెడ్డి, ట్రైనీ మాస్టర్ టి.సుబ్బారావు, ప్యానల్ లాయర్లు, పారా లీగల్ వాలంటీర్లు, న్యాయవాదులు, విద్యార్థులు, కక్షిదారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఇంజనీర్ల సమస్యల పరిష్కారానికి మరింత కృషి

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఇంజనీర్స్ అసోసియేషన్ శనివారం స్థానిక ఎన్ఆర్ పేటలోని అసోసియేషన్ బిల్డింగ్ (డిపియా భవన్)లో సర్కిల్ సర్వసభ్య సమావేశం ఈపీ డిస్కమ్ అధ్యక్షులు కె.సత్య ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు.

'వందేమాతర గీతంతో ప్రారంభమయిన ఈసమావేశానికి ముఖ్య సలహాదారు ఏ.సుబ్బారావు, రాష్ట్ర అధ్యక్షులు వి.వి.మహేశ్వర రెడ్డి, జనరల్ సెక్రటర్ జోగినాయుడు రాష్ట్ర వెల్ఫేర్ ఫండ్ చైర్మెన్ సతీష్, డిప్యూటీ సెక్రటరీ జనరల్ సి.సన్యాసి రావు, అసిస్టెంట్ జనరల్‌సెక్రటరీ పట్నాయక్,జాయింట్ సెక్రటరీ ఏ సంజయ్ కుమార్, ఫైనాన్స్ సెక్రెటరీ త్రినాధ్, జిల్లా సెక్రటరీ ఆర్ భీమేశ్వరరావు ,జిల్లా ట్రెజరర్ పి.శ్రీనివాస రాజు ,బిల్డింగ్ సెక్రటరీ శివశంకర్ డివిజనల్ ఆఫీస్ బేరర్స్‌తో బాటు జిల్లాలోని కార్య వర్గ సభ్యులందరూ హాజరయ్యారు. అసోసియేషన్ రాష్ట్రఅధ్యక్షుడు వి.వి.మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులకు సంబంధించిన కొత్త పేస్కేలు - 2022 లోని కొన్ని అంశాలను పునః పరిశీలించి వాటిని పరిష్కరించడంలో సత్వర చర్యలు చేపట్టాలని, త్వరితగతిన మెడికల్ పాలిసీ ని ఇంప్లిమెంట్ చేయాలని రాష్ట్ర యూనిట్ ద్వారా స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ విజయానంద్‌ని కోరుతామని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ పవర్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ ఏలూరు, పశ్చిమ గోదావరి (భీమవరం)రెండు సర్కిల్స్‌కు నూతన కార్యవర్గ ఎన్నికలకు సంబంధించి జనరల్ బాడీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఎన్నికలు ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారులుగా వ్యవహరించిన డిస్కాం జనరల్ సెక్రటరీ జోగినాయుడు, డిప్యూటీ సెక్రటరీ జనరల్ పి.సన్యాసి రావు తెలిపారు.కాగా అసోసియేషన్ ఏలూరు సర్కిల్ అధ్యక్షుడుగా ఆర్. భీమేశ్వర రావు, కార్యదర్శిగా ఎ.సంజయ్ కుమార్, ట్రెజరర్‌గా ఎస్.శివ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా స్వామి ఆర్గనైజింగ్ సెక్రటర్ (వుమెన్)గా ఏ.రమాదేవి. బిల్డింగ్ సెక్రటరీగా కెశివశంకరంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ పవర్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ వెస్ట్ గోదావరి భీమవరం సర్కిల్ అధ్యక్షుడుగా ఏ.సతీష్, కార్యదర్శిగా పి.శ్రీనివాసరావు,ట్రెజర్ శ్రీ జివిజీ రవి శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా ఆర్ సుబ్రహ్మణ్యం, ఆర్గనైజింగ్ సెక్రటరీ (వుమెన్) గా బిల్డింగ్ సెక్రటరీగా వి.ప్రసాద్ రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగాసత్య ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర నాయకులుగా సుబ్బారావు , మహేశ్వర రెడ్డి , సన్యాసిరావు , డిస్కామ్ నాయకులుగా తనతో బాటు, ఎంతోమంది ఏలూరు జిల్లా నుంచే ప్రాతినిధ్యం వహిస్తున్నారని, అందుకు చాలా గర్వంగా ఉందని తెలిపారు.

# కొత్తపల్లి క్యాడర్లో జోష్





**నర్సాపురం, మేజర్‌న్యూస్ :** మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు క్యాడర్‌కు కూటమి ప్రభుత్వం జోష్ నింపింది. ప్రభుత్వం ఏర్పాటు అయిన దగ్గర నుండి కొత్తపల్లికి ఏదో పదవివస్తుందని నియోజకవర్గంలోని ఆయన అభిమానులు ఆశించారు. టీటీడీ చైర్మన్, ఆర్టీసీ చైర్మన్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు ఇలా ఎన్నో ఊహాగానాలు సికార్లు చేశాయి. ఆ పదవులన్నీ భర్తీ అవుతూ ఉండటంతో క్యాడర్లో కొంత నిరాశ నెలకొంది. శనివారం కాపు కార్పొరేషన్ చైర్మన్‌గా సుబ్బారాయుడను ప్రకటించడంతో ఆయన అభిమానులు ఆనందోత్సాహాలతో తేలియాడారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి అధికారిక ప్రకటన రాగానే ఆయన నివాసానికి అభిమానులు చేరుకున్నారు. సుబ్బారాయుడు స్థానికంగా లేకపోవడంతో ఆయన సోదరుడు మాజీ ఎమ్మెల్యే జానకిరామ్, కొత్తపల్లి కుమారుడు మున్సిపల్ వైస్ చైర్మన్ నానీలను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

పలువురు కొత్తపల్లితో ఫోన్లో సంప్రదించి శుభాకాంక్షలు తెలిపారు. కాపు కార్పొరేషన్ చైర్మన్‌గా గత తెలుగుదేశం ప్రభుత్వంలోనే సుబ్బారాయుడు పనిచేశారు. తిరిగి అదే పదవి ఇవ్వటంతో అభిమానులుసంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## 9వ వార్డులో దేశం సభ్యత్వ నమోదు



**నర్సాపురం,మేజర్‌న్యూస్:** పట్టణంలోని 9వ వార్డులో శనివారం తెలుగుదేశం పార్టీసభ్యత్వకార్యక్రమాన్ని చేపట్టారు. నియోజకవర్గ ఇన్చార్జి పొత్తూరి రామరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కొల్లు పెద్దిరాజు.కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్. పెమ్మాడి వెంకట శ్రీదేవి సిరిగినీడి లక్ష్మి. గునిశెట్టి రామకృష్ణ.పెండ్రశ్రీనివాస్, బస్వాన్ని నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో సర్వం కోల్పోయిన బాధితులకు పాలడుగు చేయూత



అగిరిపల్లి,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన అగిరిపల్లి హరిజనవాడలో ఈ నెల 6న విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో గొల్లపల్లి విజయ్ కుమార్ పూరీఇల్లు పూర్తిగా దగ్ధమై, సర్వంకోల్పోయి, కట్టు బట్టలతో మిగిలారు. ఈవిషయం తెలుసుకున్న స్థానిక భాగ్యలక్ష్మి ఇండియన్ గ్యాస్ నిర్వాహకులు పాలడుగు వెంకట శ్రీనివాసరావు బాధిత కుటుంబానికిశనివారం నిత్యవసర వస్తువులు, వంట సామాగ్రి, దుప్పట్లు తదితరవస్తువులు అంద జేశారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ యూనస్,వీఆర్వో వంశీ, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి గెలుపే లక్ష్యంగా క్రీడల్లో పాల్గోవాలి

: డివి ఈవో ప్రభాకర్ రావు





**పెదవేగి మేజర్ న్యూస్ :** ప్రతి విద్యార్థి గెలుపే లక్ష్యంగా క్రీడలలో పాల్గొనాలని డివి ఈవో(జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి) బి ప్రభాకరరావు సూచించారు. శనివారం పెదవేగి మండలం ఎంఆర్సి కాలనీలో గల జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంలో రాష్ట్ర స్థాయి బాల్ బ్యాట్మెంటన్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుండి విచ్చేసిన క్రీడాకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ క్రీడలు ప్రతి విద్యార్థికి ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు. క్రీడా పోటీలలో పాల్గొనే విద్యార్థులు గెలవాలనే లక్ష్యంతో పాల్గొనాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పెదవేగి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎం వెంకటేశ్వరరావు, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ కే జయరాజు, పిడి గురుమూర్తి, వివిధ జిల్లాల నుంచి వచ్చిన పీఈటీ, పీడీలు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని విద్యార్థిని మృతి



**కైకలూరు,మేజర్ న్యూస్:** లారీడీ విద్యార్థి మృతి కైకలూరు మండలం వేలంపేట గ్రామానికి చెందిన బోయిన పల్లవి 9 వ తరగతి విద్యార్థిని, టౌన్‌హాల్ సమీపంలో ట్యూషన్ కి వెళ్లి సైకిల్‌పై ఇంటికి వెళుతుండగా కుమారి థియేటర్ వద్ద చేపల లోడుతో వెళుతున్న ఏపీ 37టీఎస్ 7797 నెంబరు కలిగిన లారీ పల్లవి తలపై నుండి వెళ్లిపోవడంతో విద్యార్థిని అక్కడికక్కడే మృతి చెందింది. సంఘటన స్థలానికి సీఐ తన సిబ్బందితో హుటాహుడను వచ్చి మృతి చెందిన పల్లవిని పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు ఆసుపత్రికి తరలించారు. లారీ డ్రైవర్ పరారీలో ఉన్నాడు. దీనిపై ఎటువంటి కేసు నమోదు కాలేదు.